కర్నూలు | నంద్యాల

వార్త

15 ఆగస్టు, 2024 గురువారం పేజీలు 4


# ఏపీలో కంపెనీల ఏర్పాటుకు సహకారం అందించండి

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీలు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ కాన్సులేట్ జనరల్ సైలాయ్ జాకీను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీటీ భరత్ కోరారు. మంగళగిరిలో ఏపీఐఐసీ భవనంలో మంత్రి టీజీ భరత్‌ను ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ కాన్సులేట్ జనరల్ సైలాయ్ జాకీతో పాటు వారి బృందం కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టెందుకు ఉన్న అవకాశాలను చర్చించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టెవారికి అన్నివిధాల సహకరిస్తామని వివరించారు. ఆస్ట్రేలియాలో తెలుగువాళ్లు ఎంతో మంది ఉద్యోగాలు చేస్తున్నారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఏపీలో కంపెనీలు విస్తరించేందుకు కృషిచేయాలన్నారు. ఈవిషయంపై ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు.

# అప్పులబాధతో.. రైతు దంపతులు ఆత్మహత్య..!

**- అబ్దులాపురం గ్రామంలో విషాదం**



**వెలుగోడు, ఆగష్టు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అబ్దులాపురం గ్రామంలో అప్పులబాధ తాళలేక రైతు దంపతులు ఉదార్ మహేశ్వర్‌రెడ్డి (45) ఉదార్ ప్రశాంతి (39)లు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వెలుగోడు ఎస్ఐ భూపాలుడు తెలిపిన వివరాల మేరకు మహేశ్వర్‌రెడ్డి, ప్రశాంతిల దంపతుల కుమారుడు నిఖిల్‌రెడ్డి ఇంటర్ చదువుతున్నాడు. అయితే అప్పులు భారం కావడంతో వారికున్న పొలం సరైన ధరకు విక్రయించబడక, తెచ్చిన అప్పులు చెల్లించలేక తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత పొలంలోనే క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్ఐ తెలిపారు. కుమారుడి ఉన్నత విద్యకోసం అస్తికి మించిన అప్పులు చేశారని అప్పులు చెల్లించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అంతేకాకుండా వెలుగోడు గ్రామానికి చెందిన చంద్ర వెంకటేశ్వర్‌రెడ్డి కూతురు ప్రశాంతికి, అబ్దులాపురం గ్రామానికి చెందిన మహేశ్వర్‌రెడ్డితో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. వెలుగోడులోని మామ అయిన వెంకటేశ్వర్‌రెడ్డి ఇంట్లో గత కొన్ని సంవత్సరాలుగా కాపురం ఉన్నారు. మామ ఇంటి నుండి పొలం వద్దకు వచ్చి పురుగుమందు సేవించి భార్యభర్తలిద్దరు చనిపోయారని ప్రస్తుతం అబ్దులాపురంలో నివాసం ఉండడం లేదని గ్రామస్థులు తెలిపారు. ఈఘటనతో అబ్దులాపురం, వెలుగోడు గ్రామాల్లో విషాదం నెలకొన్నాయి. మృతదేహాలను ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు.

# సగర్వం.. నా భారతం..!



- ఎందరో అమరవీరుల త్యాగఫలం..
- వారి స్ఫూర్తిగా పాడుదమా స్వేచ్ఛా గీతం..
- జనం గుండెల నిండా.. మువ్వన్నెల జెండా..
- నిర్భయంగా ఎగరవేయుదమా..
- జాతి పతాకం..
- నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవం..

**కోసిగి, ఆగష్టు 14, ప్రభాతవార్త**
'భరతమాత దాస్య శృంఖాలను తెంచడానికి ఆ తల్లి ముద్దుబిడ్డలు ఎందరో బలిదానాలయ్యారు.. తమ జీవితాలనే త్యాగం చేసారు..ఉరి కొయ్యలను, చెరసాలలను చిరునవ్వుతో ఆహ్వానించారు.. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాధులను అహింసా అనే ఆయుధంతోతరిమికొట్టడంలో స్వాతంత్ర్య వీరులు సఫలం అయ్యారు..వారి త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యదినం.. ఈ స్వాతంత్ర్య దినోత్సవంలోప్రతి ఒక్కరూ ఏకమై..ఐకమై..ఒకే గీతమై..భారతీయతత్వమై.. సామరస నినాదమై..పాడుదమా స్వేచ్ఛా గీతం.. ఎగరేయుదమా జాతిపతాకం.. జనం గుండెల నిండా..మువ్వన్నెల జెండా ఎగురగా.. ముదావహంతో నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలనుజరుపుకుందాం.. కుల,మత,జాతి తారతమ్య బేధాలు లేకుండా ముచ్చటించుకుందాం.. జాతి విద్రోహుల గురించి , జలియన్‌వాలాబాగ్‌లో జరిగిన దారుణ మారణకాండాలు గుర్తుకు రాగా, స్వరాజ్యం నా జన్మహక్కు అన్న మహారాష్ట్రాం..హింసకు ప్రతి హింస అన్న వీరభూమి పాంచాలం..నాటి స్వాతంత్ర్య ఉద్యమంలోని వందేమాతరం గీతం ఒక్కసారి తలుచుకుని చేయుదామా 78వ స్వాతంత్ర్య దినోత్సవం"..

"స్వగర్వం నా భారతదేశం(మేరా భారత్ మహాన్)..ఈ మాట వినగానే మన నరనరాల్లోనూ దేశభక్తి ఉప్పొంగడం ఖాయం.. భారతీయులైన ప్రతి ఒక్కరూ తల పైకెత్తి మరీ సగర్వంగా మనకు ఉన్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యల గురించి మాట్లాడుతూ ఉంటారు..కొన్ని వందల ఏళ్ల పాటు బ్రిటిష్ వారి బానిస సంకెళ్లలో నలిగిపోయిన భారతావనిని వారి కబంధ హస్తాల నుంచి విడిపించిస్వాతంత్ర్యం దిశగా నడిపించేందుకు ఎందరో గొప్ప గొప్ప నాయకుల శ్రమ, త్యాగఫలమే కారణమని మనందరకి తెలుసు.. ఆగస్టు15 అనేది పండుగ మాత్రమే కాదు.. అదో గొప్ప దినం.. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన రోజు.. నేడు మనం ఇంత స్వాతంత్ర్యంగా భారతదేశంలో బతుకుతున్నామంటే దానికి కారణం ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు.. ఆగస్టు 15 వచ్చిందంటేచాలు ప్రతి భారతీయుడిలో ఒక ఉద్వేగం, ఒక ఆలోచన, ఒక పోరాట పటిమ గుర్తుకొస్తాయి.. చిన్నా,పెద్ద, ముసలి, ఆడ,మగ అనేతేడా లేకుండా ప్రతి ఒక్క భారతీయుడు ఆగస్టు 15ను సంబరంగా



• వివరాలు 2లో

# నిండుకుండలా శ్రీశైలం రిజర్వాయర్

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు14, ప్రభాతవార్త**

శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండలా తలపిస్తుంది.జలశయం ఇంజనీర్లు గరిష్టస్థాయి నీటినిల్వాలు ఉంచడంతో గంగమ్మ తోనికిసులాడుతుంది.రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని జేన్-కొ అధికారులు చేస్తున్నారు.బుదువారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 880.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 192.5300 టియంసిలుగా నమొదు అయింది.ఎగువ జూరాల నుండి విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 32,871 క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుంది.సుంకేసుల నుండి 1,06,925 క్యూసెక్కు నీరు మొత్తం 1,39,796 క్యూసెక్యుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది.కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 30,913 క్యూసెక్యుల నీరు,ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,540 క్యూసెక్యుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.



# శ్రీశైలం ఈఓ బదీలికి.. రంగం సిద్ధమా..!?

: 11 నెలల క్షేత్రపాలనలో లోపాలేన్నో ఈశ్వరా ..!?

: శ్రీగిరి పాలన ప్లాఫా...? అట్టర్‌ప్లాఫా ..?

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు14, ప్రభాతవార్త**

శ్రీగిరి పాలన ప్లాఫా...? అట్టర్‌ప్లాఫా...? అన్న సందేహాలు ఉద్యోగుల్లో, భక్తుల్లో, క్షేత్రవాసుల్లో ఉత్పన్నమవుతున్నాయి.ఇక ఏముంది పాలనలో అవస్థలు, అవరోధాలు.మల్లన్న దర్శనార్థం వచ్చిన భక్తులు దేవస్థానం వసతి సముదాయంలో ఇరువురు ఉరివేసుకొని మృత్యువాతపడ్డారు,ఆలయ క్యూలైన్ల వద్ద కొత్తగా గేట్లును ఏర్పాటు చేసి తాళాలు వేసుకోని భక్తులకు అవస్థలు,దేవస్థాన అధికారి నిర్ణయం పట్ల భక్తులు అసంతృప్తి,శ్రీశైలం ఉగాది మహోత్సవాల్లో శ్రీశైల మల్లన్న దర్శనార్థం స్నేహితులతో కలసి వచ్చి లింగాలగట్టు పాతళగంగలో పుణ్యస్నానానికి వెళ్లిన హైదరబాద్‌కు చెందిన వాసి శశి నీటమునిగి మృతి,జనవరి మాసం 26 వ తేదిన అంతర్జాలం టికేట్ల మాయాలో హైదరబాద్‌కు చెందిన ఓ భక్తుడు గోసేవా టికేట్టును ఆన్‌లైన్ ద్వారా టికేట్టు తీసుకుంటే ఆ టికేట్టు పైన గత ఏడాది పేర టికేట్టు నమొదు కావడం అంతర్జాలం మాయా ఏమైన జరుగుతుందా అని భక్తులకు పలు అనుమానాలు కలిగించడం,పి బ్రవరి మాసంలో హైదరబాద్‌కు చెందిన ఓ భక్తుడు కొనుగోలుచేసిన పులిహోరాలో చికేన్ ముక్క ప్రత్యక్ష్యమవ్వడం భక్తుడి పిరా ్యదుతో మీడియాలో దుమారం లేవడం,మార్చినెలలో దేవదాయశాఖలో పాలన సౌలభ్యం దృష్టిలో ఉంచుకోని అధికారులను,సిబ్బందిని అంతర్గత బదీలీలు నిర్వహించి అమలుపరుస్తూన్నట్టు లేఖ విడుదల చేసి కారణం ఏమైందన్న సంగతి తెలుపకుండానే తాత్కలికంగా నిలుపుదల చేయడం,ఏప్రిల్ మాసంలో అప్పటి ప్రతిపక్షనేత,ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీశైల మల్లన్న దర్శనార్థం సతీసమేతంగా వచ్చినప్పుడు ఎన్నికల కొడ్ అమలు చూపిస్తూ మొహం చాటేయడం,ఎన్నికల కొడ్ అమల్లో ఉండగా అన్‌లైన్ వెబ్‌సైట్‌లో మార్పులు చేసి శ్రీశైలదేవస్థానంకు వచ్చే భక్తుల నుండి టికేట్టు రుసుము అదనంగా బాదుడుపై భక్తుల ఆరోపణలు,అసంతృప్తి,సాంకేతిక లోపాలతో అన్‌లైన్‌లో సమస్యలు తలేత్తడంతో టికేట్ల జారి నిలిపివేసి భక్తులకు మ్యాన్యువల్ దర్శనం టికేట్లు జారిచేయడం,శ్రీశైలదేవస్థానం టోల్‌గేట్ అటవీశాఖ సరిహద్దులో ఉందని అటవీశాఖ ఉన్నాతాధికారి వివాదం చేయడం,టోల్‌గేట్ పీజు కూడా వసూలు చేయకుండా అడ్డుచేప్పడం,జూన్ మాసంలో టోల్‌గేట్ వద్ద అటవీశాఖ సరిహద్దు వివాదం తేరలేపడం,దేవస్థానం,అటవిశాఖ భూపంపిణిలో సరిహద్దుకు దేవస్థానం చేప్పట్టిన కంచే పనులను అటవీశాఖ నిలిపివేయడంపై సరియైన నిర్ణయం తీసుకోని పనులను కోనసాగించలేకపోవడం,జులై మాసంలో దేవస్థానం ఒప్పంద ఉద్యోగులు శ్రీశైలం అటవీ సమీపంలో జూదం అడుతూ పోలిసులకు పట్టబడడం,జులై మాసంలో దేవస్థాన ఉద్యోగుల అంతర్గత బదీలీల ప్రక్రియ చేపట్టి అధికారికంగా లేఖను విడుదల చేసి దానిని మరల నిలుపుదల చేసి కారణం ఏమైనదన్నది తెలపకుండానే చేయడం,శ్రీశైలక్షేత్ర పరిదిలో తాత్కలిక దుఖాణాలు క్రొత్తగా వేయడంతో వాటిని తోలగించేందుకు కమిటిని వేయడంతో దాని అమలుపై దేవస్థానం ద్వితీయశ్రేణి ఆధికారి తిరిగి ఈఓకు మరో ఉత్తరం సందించడం,క్షేత్ర అబివృద్ధి పనులకు సంబందించి 108 పనులను అన్‌లైన్ టెండర్లు పిలిచి కారణం ఏమైదన్నది తెలపకుండానే వాటిని నిలిపివేయడం,ఆగస్టు మాసంలో క్యూలైన్ల సిబ్బంది మధ్యం సేవించి భక్తులపై వీరంగం చేయడంపై భక్తులు తిరగబడి ఆంధోళన చేస్తూ ఈఓ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేయడం,శ్రీశైలంలో మేకలబండ వద్ద దేవస్థానం కొబ్బరి చిప్పల గౌడౌన్ అగ్నిప్రమాదం జరగడం,ఇలా పాలనంతా....

• వివరాలు 2లో



ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం అత్యంత సందర్శనీయ స్థలంగా పేరోందింది.తెలుగు రెండు రాష్ట్రాలే కాకుండా దేశ,విదేశాల నుండి భక్తులు తండోపా తండాలుగా శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం పెద్ద సంఖ్యాలో తరలివచ్చి మురిసిపోతుంటారు.మల్లన్న సన్నిది దర్శనానంతరం ప్రతి భక్తుడు ఆధ్యాత్మికతతో పరవశించిపోతారు.ఈ మహ దివ్యక్షేత్రం మహిమాన్వితం ఈ క్షేత్ర దర్శనమే సర్వపాపా హరణం అంటూ భక్తుల విశ్వాసం.పర్వదినాల మాదిరిగానే సాదరణా రోజుల్లో కూడా భక్తులతో మల్లన్నక్షేత్రం నిత్యం కిటకిటలాడుతుంది.ఈక్షేత్ర ప్రాసస్త్యం దేశం నలుమూలలా వ్యాపించింది.తిరుమల తిరుపతి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలా శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను కూడా మాస్టర్ ప్లాన్ అమలు పరచి అబివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని ప్రభుత్వ పాలకుల సంకల్పం.ఈ నేపథ్యాంలోనే శ్రీశైలం దేవస్థానంకు గత ఏడాది సెప్టేంబర్ 24వ తేదిన 68వ ఈఓగా దంతులూరి పెద్దిరాజు భాధ్యతలను స్వీకరించారు.క్షేత్రపాలన చేతపట్టి 11 నెలల కాలం గడుస్తుఉంది.ఈ సంది కాలంలో క్షేత్రపాలనలో లోపాలేన్నో ఈశ్వరా..? అంటున్నారు మల్లన్న భక్తులు.


78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



శ్రీ పి రంజిత్ భాషా, జిల్లా కలెక్టర్,కర్నూలు.

శ్రీ అమర్‌నాథ్ రెడ్డి
ఎన్ఆర్ఈజిఎస్ డ్వామా పిడి,

శ్రీమతి గీతావాణి, ఎంపిడిఓ,ఆదోని.

శ్రీ అబ్దుల్ కాలిక్, ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ,ఆదోని.

అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, ఆదోని

78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



శ్రీ పి రంజిత్ భాషా, జిల్లా కలెక్టర్,కర్నూలు.

నాసర రెడ్డి,
జడ్‌పిసిఈఓ, కర్నూలు.

శ్రీమతి గీతావాణి, ఎంపిడిఓ,ఆదోని.

విజయశేఖర్, ఏఓ, ఆదోని.
వీరభద్రప్ప, సీనియర్ అసిస్టెంట్, ఆదోని.
నాగరాజు, ఈఓపిఆర్‌డి, ఆదోని.
పంచాయతీ కార్యదర్శులు :
కె నాగరాజు , చంద్రశేఖర్
విజయలక్ష్మి , కృష్ణ
చంద్రకళావతి , బాబు
వేణుగోపాల్‌రెడ్డి , మంజునాథ్
వనజ , సురేష్
ఓంప్రకాష్, మల్లికార్జున

అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

















# సగర్వం.. నా భారతం..!

(మొదటి పేజీ తరువాయి ) :

**స్వాతంత్ర్య పోరాట పటిమ:**

ఎందరో వీరుల త్యాగ ఫలితమే నేటి మన స్వాతంత్ర్యం.. నేడు మనం బానిస సంకెళ్లు తెంచుకుని స్వేచ్ఛా వాయువులు పీల్చుకునిస్వేచ్ఛగా ప్రజాస్వామ్యయుతంగా జీవనం కొనసాగిస్తున్నా మంటే అందుకు ఆనాటి వీరుల త్యాగాల ఫలమేనని చెప్పక తప్పదు.. ఉరి కొయ్యన వేలాడిన భగత్‌సింగ్‌ను తలచుకుని సుఖదేవ్‌ను మననం చేసుకుని, బాలగంగాధర్ తిలక్‌ను ఎదను తలుచుకుని, 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటును తొలి విజయంగా మలచుకుని, లాలా లజపతిరాయ్, దాదాబాయ్ నౌరోజీ, మోతీలాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయి పటేల్, బి.ఆర్.అంబేద్కర్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, గోపాలకృష్ణ గోఖలే, మహ్మద్ ఆలీ జిన్నా, మౌలానా అబ్దుల్ కలాం అజాద్ తదితరుల త్యాగాలను తలచుకుంటూ..కన్నెగంటి హనుమంత వెన్నులోని బాకు తలచి ఎగురవేయనున్న తిరుగుబాటు జెండా..నాటి స్వాతంత్ర్యోద్యమానికి స్పూర్తి కాగా అజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించిన సుభాష్ చంద్రబోస్ మరి మరీ గుర్తుకు రాగా అహింస అనే ఆయుధంతో, ఉప్పు సత్యాగ్రహం పోరాటంతో, విదేశీ బహిష్కరణ నినాదంతో ఒక్క నెత్తుటి బొట్టు కూడా చిందించకుండా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన సమరశీలి జాతిపిత బాపూజీ కన్న కలలు ఆశయాలతో నేడు మనం స్వాతంత్ర్య దినోత్స వంజరుపుకుంటున్నాం.. పాడవోయి భారతీయుడా..ఆడి పాడవోయి విజయగీతిక అన్న ఉత్సాహంతో ముందుకు సాగుదాం.. భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమాన్ని స్వర్ణాక్షరాలతో లిఖితం చేసుకుంటూ నేను భారతీయున్నే అన్న జాతియోద్యమ స్పూర్తితో ముందుకుసాగుదాం.. దేశ వ్యాప్తంగా ఆనాడు వేలాది మంది భరతమాత ముద్దుబిడ్డలు స్వాతంత్ర్య పోరాటంలో తమ వంతు పాత్రలు పోషించిజీవితాలను త్యాగం చేయగా తెలుగు వవారు సైతం తామేమి తక్కువ లేదన్నట్లుగా స్వాతంత్ర్యోద్యమంలో తమవంతు పాత్ర పోషించారు..తెలుగుల విప్లవాగ్ని అల్లూరి సీతారామరాజు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, కొమరం భీమ్, ఐలమ్మ, పుచ్చలపల్లి సుందరయ్య, తదితరులు ఆ ఉద్యమానికి తమవంతు జీవం పోసారు.. అలాంటి మహనీయుల ప్రాణాత్యాగాల రక్తార్పణమే నేటి స్వేచ్ఛా ఫలాలు..

**మరుగున పడుతున్న చరిత్ర:**

నేటి యువతరం సాంకేతిక భావజాలంలో పరుగులు తీస్తూ చరిత్రను మరిచిపోతున్నారు.. ప్రభుత్వాల విద్యా విధానాలు కూడా చరిత్రను మరుగున పడేలా చేస్తున్నాయి.. ఆనాటి దేశభక్తుల త్యాగాలను, వారి నిస్వార్థతను నేటి పాఠ్యాం శాలుగా పాఠశాలల్లో అమలు చేయడంలో ప్రభుత్వాలు ముందు వరుసలేవు.. నేటి తరానికి నాటి చరిత్రను తెలియజెప్పగలిగితే ఈ తరం నేర్చుకుని రేపటి తరానికిఆ వారసత్వ సంపదను అందించగలదు.. మహనీయుల త్యాగాలు గుర్తుండి పోయేలా ప్రభుత్వాలుకూడా కార్యక్రమాలు చేయాల్సి ఉంది.. ఏది ఏమైనా నేటి యువతరం నాటి త్యాగాలను మరిచిపోతూ వందేమాతరం గీతాన్ని వరస మారుస్తూ, సాంకేతిక విద్యా విధానంతో ముందు కెళ్తూ ఖండాంతరాలను దాటి ధనార్జన కోసం పరుగులు తీసు_ంది.. సాంకేతిక విద్యపెరగాల్సిందే.. ఖండాంతరాలు దాటాల్సిందే.. కానీ ఏ దేశమేగినా.. ఏ పీఠమెక్కినా.. ఎవ్వరెదురైనా.. ఎందుకాలిడినా.. పొగడరా నీతల్లి భూమి భార తిని.. నిలుపురా నీ జాతి నిండు గౌరవం.. అంటూ ఎలుగెత్తి కీర్తించిన రాయప్రోటు సుబ్బారావు ప్రబోధాన్ని మరోసారిమననం చేసుకుని.. పాడవోయి భారతీయుడా.. మది నిండుగా..ఈ జెండా పండుగ గీతంసారే జహాసే అచ్చా.. హిందూస్థాన్ హమారా..హమారా అంటూ నినాదించాల్సిన సమయం ఆసన్నమైంది.. ప్రతి ఏటా ఈ పండుగను జరుపుకునేందుకు కాస్తంత తీరిక చేసుకుంటే చాలు.. మన భారతీయ పండుగల్లో ఏ పండుగకూ, ఏ వేడుకకీ..ఈ స్వాతంత్ర్య దినోత్సవ పండుగ తీసిపోదు..దసరా, దీపావళి, క్రిస్టమస్, హోళీ, రంజాన్ పండుగలు వివిధ మతాలకు చెందినవైతే.. అన్ని మతాల వారు చేసుకోదగ్గ అద్వితీయ పండగ మన "స్వాతంత్ర్యదినోత్స వం"..

**"జనగణమన జాతీయ గీతం..**
**మన పెదవుల్లో మెదిలే తారకమంత్రం..**
**కాశ్మీరం నుంచి కన్యాకుమారం..**
**భిన్న సంస్కృతుల సమాహారం..**
**ప్రాణాలను కాపాడే సైనికులకు వందనం..**
**ఆకలి తీర్చే కర్షకులకు అభినందనం..**
**ఉగ్రవాదం, అవినీతిని నిర్మూలిద్దాం..**
**తుప్పుపట్టిన చట్టాలను సవరిద్దాం..**
**విద్యా వైద్యం అందరికీ అందేలా చూద్దాం..**
**కుల, మత రాజకీయాలను నశింపచేద్దాం..**
**ఆడవారిని, వృద్ధులను గౌరవిద్దాం..**
**కన్న ఊరు అభివృద్ధికి సాయం చేద్దాం..**
**మనమంతా సోమరితనాన్ని వదిలి కష్టపడదాం..**
**భారత దేశాన్ని అగ్రగామి రాజ్యంగా మార్చుద్దాం".. జైహింద్!..**

# 31న స్వర్ణామృతప్రాశం మందు ఉచితంగా పంపిణీ

**ఆదోనిలీగల్, ఆగస్టు14, ప్రభాతవార్త;** ఈనెల 31వ తేదీన స్వర్ణామృతప్రాశం మందు ఉచితంగా పంపిణీ చస్తున్నట్లు అవోపా పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. వికాస తరంగిని వారి సహకారం, ఆర్యవైశ్య సంఘం మాజీ పట్టణాధ్యక్షులు కాకుబాల్ నగేష్ సౌజన్యంతో త్రిదండి చిన్నజీయర్‌స్వామి మంగళ శాసనములతో ఈ మందును పంపిణీ చేస్తున్నామన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు నెలల చిన్నారుల నుంచి 16 సంవత్సరాల పిల్లల వరకు ఎవరైనా ఈ మందును వాడుకోవచ్చన్నారు. పట్టణంలోని 2వ పట్టణ పోలీసుస్టేషన్ సమీపంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో పంపిణీ చేస్తామన్నారు. రోగ నిరోధకశక్తి, మేధాశక్తితో పాటు చర్మ సౌందర్యాన్ని, ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9440415890 నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గడివేమలలో హర్ ఘంర తిరంగా ర్యాలీ



**గడివేము, ఆగస్టు14, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో బుధవారంనాడు భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జనసేన మండలాధ్యక్షులు సాయి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, మాజీ కార్గిల్ సైనికులు జమాల్‌బాషు, కొరపోలూరు సర్పంచ్ మాలిక్‌బాషా, గడిగరేవుల సీనియర్ నాయకులు కంది శ్రీను, గడివేముల సీనియర్ నాయకులు జమ్మిచెట్టు సంజీవరెడ్డి, బీజేపీ నాయకులు మంజుల రమణ, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఇమ్మానియేల్ మాట్లాడుతూ జాతీయ జెండా వాటి ప్రాముఖ్యతపై ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గురించి తెలుసుకోవాలని, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను గుర్తు చేసుకోవాలన్నారు. అనంతరం బైకులపై ర్యాలీగా బయలుదేరి గ్రామంలో త్రివర్ణ పతాకాన్ని బైకులపై ఉంచి భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హోరెత్తించారు. భారతదేశంపై ఉన్న దేశభక్తిని చాటారు.

# శ్రీశైలం ఈఓ బదీలికి.. రంగం సిద్ధమా..!?

(మొదటి పేజీ తరువాయి ) :

అస్థవ్యస్థ ంగా కాలంవెల్లబుచ్చుతున్నట్లు క్షేత్రంలో విమర్శలు వెల్లువేత్తుతున్నాయి.గత ప్రభుత్వ హయంలో నియామకమైన పాలనాధికారి క్షేత్రపాలనలో,అబివృద్దిలో అట్టర్‌ప్లాఫ్...?అయినట్లు ఉధ్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.పాలనంత పడకేసినట్లు అన్నచందంగా ఎక్కడ వేసిన గోంగలి అక్కడే అన్నట్లుగా అన్న సామేతలా సాగదీయడం విమర్శలు వెల్లువేత్తుతున్నాయి.ఈ క్షేత్ర అభివృద్ధిని,పాలన పరమైన అంశాల్లో సరియైన నిర్ణయాలు తీసుకోనే క్షేత్రపాలనాధికారిని ప్రస్తుత ప్రభుత్వం నియమిస్తే అబివృద్ది మరింత వేగంగా ముందుకు పోతుందని,బాగుటుందని భక్తులు కోరుతున్నారు.

# నేడు ఉచిత మెగా వైద్యశిబిరం,రక్తదాన శిబిరం

**హొళగుంద,ఆగస్టు 14,ప్రభాతవార్త**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని జమాతే అహ్లె హదీస్ యువత ఆద్వర్యంలో నేడు గురువారం మండల కేంద్రమైన హొళగుందలో తేరుబజార్ వద్ద ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జమాతె అహ్లె హదీస్ యువత బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం,రక్తదాన శిబిరంలో ఈసిజి స్కానింగ్,కంటి పరీక్ష,జనరల్ చెకప్,రక్తదానం,అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. వైదు ్యల పరీక్ష అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్‌కు ఆసక్తి కలవారు ఆరోజు సాయంత్రమే వైద్యుల వెంట కర్నూలుకు వెళ్లవలసి ఉంటుందన్నారు. మెడిప్లస్ రక్తసేకరణ సంస్థ కర్నూలు వారి సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారికి మెడిప్లస్ రక్త సేకరణ సంస్థ ద్వారా ఐడి కార్డులు అందిస్తారని ఈ ఐడి కార్డు ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్ బ్రాంచులలో ఉచితంగా రక్తాన్ని పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆత్మకూరు డిఎస్పీని కలిసిన కొత్తపల్లి టిడిపి నాయకులు



**కొత్తపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్తః** ఆత్మకూరు డిఎస్పీ కార్యాలయంలో నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్‌ను బుధవారం కొత్తపల్లి మండల టిడిపి మండల కనీ ్వనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ లింగస్వామి గౌడ్‌ల అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసంరద్భంగా ఆయనకు దుశ్శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఆయనతో పలువిషయాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బుచ్చిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి**

**పత్తికొండ,ఆగస్టు 14,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగం కలి ్పంచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రతిఒక్కరు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి,లోక్ అదాలత్ ప్యానల్ న్యాయవాదులు నాగేష్,అశోక్ కుమార్‌లు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆద్వర్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలోని కస్తూరిబా విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయవాదులు పాల్గొని భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిధికి లోబడి ప్రతిఒక్కరు జీవించాలన్నారు. రాజ్యాంగం చేసిన చట్టాలను అనుసరించి కోర్టులు పని చేస్తాయన్నారు. ఏదైన సమస్యలు వచ్చినప్పుడు కోర్టులను ఆశ్రయిస్తే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి షబానా,బార్ అసోసియేషన్ కోశాధికారి రాజశేఖర్ నాయుడు,సహాయ కార్యదర్శి వాసుదేవ నాయుడు,లోక్ అదాలత్ క్లర్క్ రాఘవేంద్ర,ఉపాధ్యాయ సిబ్బంది ప్రసన్న లక్ష్మి,మెరీగ్రేసమ్మ,స్వరూపరాణి,అంబిక,విద్యార్థినీలు పాల్గొన్నారు.

# స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన సేవలు మరవలేనివి



**ఆత్మకూరు,ఆగస్టు14,ప్రభాతవార్త:** స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తాగ్యాలు చేశారని వారి సేవలు మరవలేనివి అని మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, ఎస్.వి విద్యా సంస్థల ఆదినేత సాయిప్రణీత్, చైతన్య స్కూలు కరస్పాండెంట్ తాజుద్దున్, రాజరాజేశ్వరి స్కూలు కరస్పాండెంట్ పురుషోత్తం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నంలు అన్నారు. బుదవారం పట్టణంలోని థేరిసా జూనియర్ కళాశాల నందు సిఐటియు ఆధ్వర్యంలో సమర సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు రజాక్, రామ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గాందీజి, అల్లూరి సీతరామరాజు, భగత్‌సింగ్, సుబాష్ చంద్రబోష్ లాంటి ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న జీవనమని అన్నారు. వివిద సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ప్రవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థీనీ, విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రణదీర్, దినేష్, స్వాములు, మంజుల, లక్ష్మిదేవి, భారతి, వరలక్ష్మి, హరిత, ఇందరిమ్మ, శంషాద్, ముబారక్, తదితరులు పాల్గోన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు : ఎస్ఐ

**ఆదోని రూరల్,ఆగస్టు 14,ప్రభాతవార్త**



తాలుక పిఎస్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తాలుక ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. బుధవారం తాలుక ఎస్ఐగా రామాంజనేయులు భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని అలాగే ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారి సమాచారం తమకు అందిస్తే సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎవ్వరు కూడా గొడవలకు పోకుండ అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉండాలని సూచించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటుకు సిద్ధం కావాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు14, ప్రభాతవార్త;** ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ పట్టణాధ్యక్షులు వై.టి.భీమేష , జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక అనంత మంగళ ఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేందం్రలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం గత కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలని అవలంభించడానికి ప్రయత్నాలు సాగిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నాలు కొనసాగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులను సంహరించుకుంటూ అదానీ, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తోందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కూడ్బా ప్రయివేట్ పరం చేయాలని చూస్తోందన్నారు. దీంతో ఎందరో కార్మికులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొర్రపాటి జయమ్మ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు స్వామిదాసు, నాగేంద్ర, జయరాజు, నరసింహులు, కోసిగి ఈరన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సోమన్న, తాయన్న, ఎల్లప్ప, ఆటో కార్మిక సంఘం నాయకులు చిట్టిబాటు, జోషప్, వలీ తదితరులు పాల్గొన్నారు.

# అజాదిక అమృతపై ర్యాలీ..



**కోసిగి, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా అమలు చేస్తున్న అజాదిక అమృతపై విద్యార్థులు జాతీయ జెండాలు పటు ్టకునిర్యాలీ నిర్వహించారు..బుధవారం కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాల హైస్కూల్ విద్యార్థులు ఎంఈవో-1 మొయినుద్దిన్ అధ్యక్షతనపాఠశాల హెచ్ఎం ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల నుండి బయలుదేరి పుర వీధుల గుండా ర్యాలీని చేపట్టి స్వాతంత్ర్య సమరంలో పోరాటాలు చేసిన అమర వీరుల త్యాగాలను కొనియాడుతూవారిని స్మరించుకుంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీని నిర్వహించారు.. గురువారం జరుగబోయే స్వాతంత్ర్య దినోత్సవాన్నిప్రతి ఒక్కరు వేడుకలుగా జరుపుకోవాలని అంతేకాకుండా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు.. ఈ ర్యాలీలోనాడు-నేడు పర్యవేక్షకులు రంగరాజు, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**- ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి**



**ఆదోనిలీగల్, ఆగస్టు14, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మురళీమోహన్, వైస ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన 120 అడుగుల జాతీయ పతాకాన్ని ర్యాలీగా నిర్వహించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి యూనియన్ బ్యాంకు వరకు ర్యాలీ చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఇంటిలో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపుని చ్చారు. . ప్రతి భారతీయ పౌరుడు ఇంటిపైన కూడా మన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటాలలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అశువులుబాసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జొనాథన్, ఉమాదేవి, అధ్యాపకులు ఎర్రిస్వామి, మోహన్‌రెడ్డి, సంతోషి, సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్దికెర రైల్వే బ్రిడ్జి వెడల్పు అంతేనా..!

**మద్దికెర,ఆగస్టు 14,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో మద్దమాంబకుంట సమీపాన రెండు రైల్వే అండర్ బ్రిడ్జిలు వెడల్పు చేయాలని గత ప్రభుత్వ హయాంలో గ్రామంలోని అనేక మంది రైతులు,రాజకీయ నేతలు,యువజన సంఘాలు,వ్యవసాయ కార్మికులు గతంలో రైల్వే డిఆర్ఎంను,జిల్లా కలెక్టర్‌ను గత ప్రభుత్వం నియోజకవర్గ ఎమ్మెల్యేలను అనేకమార్లు కలిసి విన్నవించినప్పటికీ బ్రిడ్జిని వెడల్పు చేయలేకపోగా మల్లప్ప గేటు అండర్ బ్రిడ్జిలో నీరు నిల్వఉండడం వల్ల గతంలో రెండు వృషబాలు మృతిచెందడం జరిగింది. ప్రస్తుతం కూడా నీరు అలాగే నిల్వ ఉండడం జరుగుతుంది. 12వేల ఎకరాలకు పైగా నల్లరేగడి పొలాలను రైతులు సాగు చేయడానికి ఈదారి ప్రధానమైనప్పటికీ ప్రజా ప్రతినిధుల్లో అధికారులలో ఎలాంటి చలనంలేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా తెదేపా ప్రభుత్వ హయాంలో రైతుల కష్టాలను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట



**ఆదోని రూరల్,ఆగస్టు 14,ప్రభాతవార్త**

మండల పరిధిలోని దొడ్డనకేరి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్బంగా వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్పించడానికి మీవంతు కృషి చేయాలని ఏపివిబిఎస్ జిల్లా నాయకులు ఎల్లార్తి అర్జున్,సురేష్,కరివేముల చంద్రశేఖర్,మంత్రాలయం నియోజకవర్గ వాల్మీకి సహోదరులు నరసింహులు,చిన్న నరసప్ప,హులేబీడు వీరేష్,వాల్మీకి యువ నాయకులు కోరారు.

# కురువ సామాజికవర్గం ఆధ్వర్యంలో వర్షం కోసం పూజలు

**గడివేముల, ఆగస్టు14, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని కురువ సామాజికవర్గం ఆధ్వర్యంలో వర్షం కోసం గత తొమ్మిది రోజుల నుంచి పూజలు చేస్తున్నారు. ఈ మేరకు కురువ సామాజికవర్గం కులదైవం భీరప్పస్వామి ఆలయం నుంచి బుధవారం లింగమయ్యస్వామి అరుగు వద్దకు డప్పులతో, మడుగు నీటి బిందెలతో భక్తిశ్రద్ధలతో పురవీధులగుండా ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. లింగమయ్య అరుగు వద్దకు చేరుకుని కురువ సంఘం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని లింగమయ్యస్వామికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరిరోజు బుధవారం నాటితో 9 రోజులు ఈ కార్యక్రమం పూర్తి అవడం జరిగిందన్నారు. సరైన వర్షాలు కురవని సమయంలో తమ కుల ఆనవాయితీ ప్రకారం వర్షం కోసం లింగమయ్య నీటి బిందెలతో వెళ్లి స్వామికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని సంఘం పెద్దలు తెలిపారు. ఈవిధంగా లింగమయ్యస్వామికి పూజలు చేస్తే తప్పకుండా వర్షం కురుస్తుందని తమ ప్రగాఢ నమ్మకమని, పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారమని కురువ సంఘం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బనగానపల్లె పట్టణం వ్యాపారానికి అనువైన ప్రాంతం

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**

**- బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా డ్రోన్ కెమెరా ఆవిష్కరణ**

**- వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం వ్యాపార రంగానికి ఎంతో అనువైన ప్రాంతమని వ్యాపారులు వివిధ రంగాల్లో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు రూ. 2లక్షలు విలువచేసే నూతన టెక్నాలజీ కలిగిన డ్రోన్ కెమెరాను పట్టణంలోని స్టేట్ బ్యాంకు రోడ్డు నందు క్లాసిక్ ఫోటోస్టూడియో యజమాని నసీమ్ ఏర్పాటు చేయడంతో దానిని బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో అధునాతన టెక్నాలజీని ఉపయోగించి వ్యాపార రంగాల్లో అన్ని వర్గాల వారు మరింత అభివృద్ధి చెందాలని బనగానపల్లె పట్టణంతోపాటు నియోజకవర్గం వ్యాపార రంగానికి జిల్లాలో కేంద్ర బిందువు కావాలని ఆ మాదిరిగా అన్ని వర్గాల వారు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# గూడూరులో హర్ ఘర్ తిరంగాపై ర్యాలీ



**గూడూరు,ఆగస్టు 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై బుధవారం మండల స్థాయి అధికారులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధకారులు 78వ స్వాతంత్ర్య దినోత్సవాలల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని,ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిడివో జయసింహారెడ్డి,తాహశీల్దార్ రామాంజినేయులు,మండల విద్యాశాఖాధికారి సునీలమ్మ,ఎస్.ఐ హనుమంతయ్యలు,నగర పంచాయతీ పాలక వర్గం సభ్యులు జులపాల వెంకటేశ్వర్లు,పొదుపు మహిళలతో భార్యీ ర్యాలీ నిర్వహించారు.

# బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యాగంటి ఆలయ ఈవో అర్చకులు

**- బీసీ రాజారెడ్డిని దుశ్శాలువలతో సన్మానించిన యాగంటి ఆలయ ఈవో**

**- రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం**

**- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులతోపాటు ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్ రెడ్డిలు బుధవారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆయన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అదే విధంగా బీసీ రాజారెడ్డి శ్రీ స్వామిఅమ్మవార్ల ఆశీర్వదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార ్యక్రమంలో యాగంటిపల్లె టీడీపీ నాయకులు బండి మౌళీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్‌శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మద్యం విక్రేతల అరెస్ట్



**కొలిమిగుండ్ల, ఆగస్టు14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అక్కదేవతల గుడి వద్ద బుధవారం సీఐ ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల సమీపంలో పిక్కేపల్లితండాకు చెందిన చంద్రనాయక్ నాటుసారా విక్రయిస్తుండగా 25లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం గొర్విమానుపల్లె గ్రామంలో మేకల రామనాయుడు మద్యం సీసాలు అమ్ముతుండగా ఆయన వద్ద నుండి 55 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు కొలిమిగుండ్ల సీఐ ఎం.రమేష్ బాబు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం సమస్య ఏదైనా ముందుండి పరిష్కరిస్తుంది

**- పార్లమెంటు సభ్యులు పంచలింగాల నాగరాజు**



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద ్యశాలలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచి కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు పంచలింగాల నాగరాజు హాజరయి బ్రాంచిని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి జెండా విష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత, వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ప్రజల వల్ల వారి ఆశీస్సుల వల్ల ఏర్పడిందని వారి సమస్య ఏదైనా ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి బాలయ్య, ఏ గిరిబాబులు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు వైద్య ఉద్యోగుల సమస్యలు అప్కాస్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు 12 పిఆర్సీ కమిటీ వేసి ఐఆర్ అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం వేతనం చెల్లించాలని రెవియాలజీ విభాగంలో పనిచేయు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వారికి ఒక నెల కంపల్సరీ లీవ్ మంజూరు చేయాలని ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న స్ట్రక్చర్, బేరర్, ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, పారామెడికల్, నర్సింగ్, నాల్గవతరగతి ఉద్యోగుల ఖాళీలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కప్పట్రాల మోహన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, చ ంద్రశేఖర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్, రాష్ట్ర కార్యదర్శి జి అబ్రహం, బ్రాంచ్ కార్యదర్శి ఖాజామోద్దీన్, కోశాధికారి సురేష్, నాయకులు హరిచంద్రనాయుడు, రమేష్, సుందర్‌రాజు, శేషిరెడ్డి, లోకేష్, నరసింహులు, రాజు, సుశీలమ్మ, సుగుణమ్మ, భాగ్యమ్మ, గీతా, కళా ్యణి, విజయలక్ష్మీ, మంగమ్మ, సావిత్రమ్మ, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**- ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని పిలుపు**



**ఆదోనిటౌన్, ఆగస్టు14, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని భాష్యం పాఠశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఎన్‌జీవోస్ కాలనీలో బుధవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హర్ ఘర్ తిరంగా అంటే ప్రతి విద్యార్థి ఇంటి పైన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ప్రతి భారతీయ పౌరుడు ఇంటిపైన కూడా మన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటాలలని భాష్యం పాఠవాల చైర్మన్ రామకృష్ణ, సీఈఓ బి.అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అశువులుబాసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠవాల హెచ్ఎం కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ అంజి, ఉపాధ్యాయ బృందం, ఆదోని భాష్యం-2 బ్రాంచ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుమిత్ర గ్రూపుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి

**కొత్తపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త:** రైతుమిత్ర గ్రూపుల ద్వారా రైతులకు ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని వెలుగు ఏపీఎం పుల్లయ్య, మండల వ ్యవసాయ అధికారి కె మహేష్ సూచించారు. వారు బుధవారం స్థానిక వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయంలో రైతుమిత్ర గ్రూప్‌ల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 200 రైతుమిత్ర గ్రూపులకు గత నాలుగు నెలల్లో సుమారు రూ.85 లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈగ్రూపుల ద్వారా రైతులకు బ్యాంకు, పొదుపు రుణాలు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ఈక్రాప్, ఇన్సు రెన్స్, సబ్సిడీ లోన్, పిఎం, ఈజిపి, పిఎంఎఫ్ఎంఈ, పిఎం జెజెబివై, ఎస్‌బివై, బుక్‌కీపింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిసి నరసింహుడు, బివోడి రాజగోపాల్‌రెడ్డి, రైతుమిత్ర గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణా తరగతులు

**కొత్తపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త:** మండలంలోని అయా గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు స్వచ్ఛభారత్ కార్మికులకు జరుగుతున్న శిక్షణా తరగతులు మూడవ రోజు బుధవారంతో ముగిశాయి. ఈశిక్షణ కార్యక్రమంలో వీరికి గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు, తాగునీటి అవసరాలు తీర్చడం, పారిశుద్ద్యం, ఘణవ్యర్థాల నిర్వహణ, వర్మీకంపోస్టు తయారీ విధానం వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ముగింపు కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి మేరీ, ఏఓ సుబ్రమణ్యం, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలతు పాల్గొని గ్రామాల అభివృద్ధికి అందరి సహకారం ఎంతో అవసరమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.

## పంట నమోదులో నిర్లక్ష్యం చేయరాదు



**కొత్తపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త:** పంట నమోదులో నిర్లక్ష్యం చేయరాదని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని కొక్కెరంచ, ఎదురుపాడు, రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసి, దస్త్రాలు పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పంట నమోదుతోనే రైతులకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. నిర్ణిత సమయంలోపు పంట నమోదు పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో అయా గ్రామాల వ్యవసాయ సహాయకులు ఆశోక్, షఫి, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు14, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి,దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం,భస్మోదకం,పుష్పోదకం,బిల్వోదకం,హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ఘనంగా ఫ్యాషన్ డ్రెస్ పోటీలు




**కర్నూలు విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్త:** స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో స్కూల్ ఎజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు బుధవారం ఈ కిడ్స్ విభాగం విద్యార్థులకు ఫ్యాషన్ డ్రెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీలకు పాఠశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరయి చిన్నారుల నుద్దేశించి మాట్లాడుతూ చిన్నతనంలోనే స్థానిక ప్రాంతాలపై అవగాహన కల్పించి సంస్కృతి సాంప్రదాయాలపై తల్లిదండ్రులు తరచుగా గుర్తుచేయాలన్నారు. సాంస్కృతి వైవిద్య వేడుకలు డైనమిక్ ఫ్యాషన్ తరహాలో విభిన్న సంస్కృతుల కళాత్మకత వాటి గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. దుస్తుల ఎంపికల ద్వారా వ్యక్తులు వారి వ్యక్తిత్వం, సృజనాత్మకత మరియు ప్రత్యేక శైలిని వ్యక్తపరచడానికి ఫ్యాషన్ షో ఉపయోగపడుతుందన్నారు. పిపి1, పిపి2 విభాగం చిన్నారులు ఫ్యాషన్ షో వేదికపై స్వతంత్ర జాతీయ నాయకులు వేషధారణలో షో అందరిని ఆకట్టుకుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ ఫ్యాషన్ షో కు న్యాయనిర్ణేతగా వ్యవహారించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్‌పై ర్యాలీ

**వెలుగోడు, ఆగష్టు 14, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో బుధవారం హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండా చేతపట్టి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, భారతీయ జనతా యువమోర్చా జిల్లా నాయకులు నాగేశ్వర్‌రావు, పురుశోత్తమ్ గౌడ్‌ల అధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ భావాన్ని పెంపొందించడానికి ప్రధాని నరేంద్రమోడీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. జాతీయ జెండాను ప్రదర్శిస్తు పట్టణంలోని పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు జాకీర్ వుశేన్, కలిలుల్లా, జనసేన నాయకులు శాలు, టిడిపి యువ నాయకులు మంజుల సునీల్ కుమార్, బిజెపి నాయకులు మధు, రవికిషోర్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## హర్‌ఘర్ తిరంగలో 300అడుగులజాతీయ జెండ



**నంద్యాల, ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల బిజెపి పార్లమెంటు కోఆర్డినేటరు అబిరుచి మధు అద్వర్యంలో హర్‌ఘర్ తిరంగలో 300అడుగులజాతీయ జెండాతో ర్యాలీ చేపట్టారు. స్థానిక నారాయణ కళాశాల విద్యార్థుల సారధ్యములో ఈ ర్యాలీ చేపట్టారు. నంద్యాలలోని నారాయణ కాలెజి విద్యార్థినీ,విద్యార్థులతో భోభా హోటల నుంచి శ్రీనివాస్ సెంటరు సంజీవనగరు గేట్ మును ంసపల అఫీసు,పద్మావతీ నగరుమీదుగా నారాయణ కాలెజ.ఇ గేట వరకు 300అడుగుల జాతీయ జెండాతో తిరంగ యాత్ర చేయటము జరిగింది. ఈకార్యక్రమోల బిజెపి జిల్లా కోఅర్డినేటరు అబిరుచి మధు, నారాయణకాలెజి, ప్రిన్సుపాల కృష్ణారెడ్డి హర్‌ఘర్ ప్రోగ్రాం కోఅర్డినేటరు తాడి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భముగా మదు మాట్లాడుతూ నీటిపాలకుల కుట్రపూరితంగా అఖండ బారత దేశాన్ని విచ్చిన్నము చేసి విడగొట్టిన అనాటి పాలకులను వ్యతిరేఖిస్తు బారతీయులంతా ఒక్కటే ఐక్యమత్యంగా జావించి ప్రశాంత అబివృద్ధి చెందిన బారత్నఉ నరేంద్ర మోడీ గారి పాలనలో చూడగలమని తెలిపారు.

## సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



**హాలహర్వి, ఆగస్టు14, ప్రభాతవార్త;** సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈఓపీఆర్‌డీ మల్లికార్జున అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై సర్పంచులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అభివృద్ధి పనుల కోసం వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిష్కరించాలని ఆయన సర్పంచులకు ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, శివ, నిరంజన్‌కుమార్, రామాంజనేయులు, హరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## హర్ .. ఘర్ ... తిరంగా పై కోడుమూరులో విద్యార్థులు ర్యాలీ



**కోడుమూరు,ఆగష్టు 14, ప్రభాతవార్త :** హర్ .. ఘర్ ... తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం కోడుమూరులో మండల స్థాయి అధికారుల బృందం విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీల్లో ఆయా పాఠశాలల విద్యార్థులతో జాతీయ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలపై నినాదాలు చేయించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలని అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలను అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలు,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య వేడుకలను పండుగలా నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడివో చంద్రశేఖర్,మండల విద్యాశాఖ అధికారులు శరబయ్య తదితులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి విగ్రహం వితరణ



**బనగానపల్లె, ఆగస్టు14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన కాశివిశాలాక్షి శ్రీ చౌడేశ్వరిమాత దేవస్థానానికి సత్యసాయి జిల్లా ధర్మవరం టౌన్ వాస్తవ్యులు కల్మిశెట్టి జయచంద్ర, పవన్ సోదరులు రూ.2లక్షలు విలువ చేసే ఉత్సవమూర్తి విగ్రహాని ్న ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రూ.2లక్షల విలువ చేసే ఉత ్సవమూర్తి విగ్రహం అందజేయడం సంతోషకరమైన విషయమని తెలిపారు. శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆశీస్సులు విగ్రహదాత కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎస్సీ బాలురవసతి గృహంలో జాతీయజెండాలతో ప్రదర్శన

**వెల్దుర్తి,ఆగస్టు14,ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎస్సీ బాలురవసతి గృహంలో బుధవారం జాతీయజెండాలతో విద్యార్థులచే వార్డెన్ ఉస్మాన్ ప్రదర్శన చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంౖ త్యదినోత్సవం పురస్కరించుకొని హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్రసాంస్కృతిక శాఖ సూచనల మేరకు విద్యార్థులతో కలిసి జాతీయజెండాలను ప్రదర్శన చేశామన్నారు.అనంతరం ఫోటోలను అప్‌లోడ్ చేసి సర్టిఫికెట్ పొందడమైందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్లకు రక్షణ కరువు

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** కరూ ్నలు ప్రభుత్వాసుపత్రిలో విధుల్లో ఉన్న డాక్టర్‌పై పేషెంట్ తాలూక అటెండర్ చేయిచేసుకున్నాడనే కారణంతో బుధవారం జూనియర్ డాక్టర్లు, పీజీ డాక్టర్లు సుమారు 600 మందికిపైగా డాక్టర్లు ర్యాలీగా వచ్చి చేయి చేసుకున్న పేషెంట్ అటెండర్‌ను తీసుకువచ్చి త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి పోలీస్‌స్టేషన్ చుట్టు సేవ్ డాక్టర్స్ అంటూ నినాదాలు చేశారు. తర్వాత కలెక్టరేట్ ఎదుట ఎన్టీఆర్ సర్కిల్‌లో రాస్తా ్రరోకో, అందోళన చేశారు. ఈసందర్భంగా జూనియర్ డాక్టర్ల జిల్లా సంఘం అధ్యక్షుడు అచ్యుత్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న డాక్టర్లపై దాడులు జరుగుతున్నప్పటికి పట్టి ంచుకునే నాధుడు లేడని వాపోయారు. అంతేకాకుండా డాక్టర్లు ఎంతగానో సేవ చేస్తున్న హాస్పిటల్‌లో కొరత ఉన్నవాటి గురించి పట్టించుకొని పెద్దలు మాపై నిందలు మోపి పేషెంట్ల మధ్య, డాక్టర్ల మధ్య దురాన్ని పెంచుతున్నారు. వీటన్నింటికి మమ్మల్ని బాధ్యుల్ని చేస్తు ఏమి జరిగినా మాపై విరుచుకుపడుతున్నారని వాపోయారు. తక్షణమే మాకు రక్షణ కల్పించాలని కలెక్టరుకు మెమోరాండం అందించారు.




## టిడిపి నేతను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొగ్గుల ఏసేపు**

**పెద్దకడుబూరు,ఆగస్టు 14,ప్రభాతవార్త**

హోసూరు గ్రామ మాజీ సర్పంచ్ భర్త టిడిపి నేత శ్రీనివాసులును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొగ్గుల ఏసేపు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి చిత్తుగా ఓడిపోయినా జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని అతని పార్టీ గూండాలే తమ పార్టీ నాయకులను హత్యలు చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని వైసిపి నాయకులను చంపేస్తున్నారని గగ్గోలు పెట్టడం సిగ్గుచేటన్నారు. శ్రీనివాసులు హత్యకు కారకులైన వారిని పోలీసులు తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. టిడిపి అధికారంలో ఉన్నా టిడిపి నాయకులను హత్య చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో వరుసగా వైసిపి నాయకులను హత్య చేస్తున్నారని వైసిపి నేత ఢిల్లీలో ధర్నా చేశారని రాష్ట్రపతి పాలన కూడా పెట్టాలని డిమాండ్ చేశారని మరి ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని జగన్‌ను ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసిపి నాయకులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి టిడిపి నాయకులను, కార్యకర్తలను కాపాడాలని ఆయన కోరారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణా తరగతులు

**నందికొట్కూరు,ఆగష్టు 14,ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 12న ప్రారంభమయిన మండల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిల శిక్షణా తరగతులు బుధవారం ముగిసాయి. పారిశుధ్యం మరియు ఘనవ్యర్థాల నిర్వహాన-గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికల పరిశీలన, ఎల్ఈడి విధ్యుత్ దీపాలు అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ.శోభారాణి,ఈఓఆర్డీ సంజన్న, పంచాయితీ కార్యదర్శిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై మువ్వెన్నల జెండా

**దేవనకొండ,ఆగష్టు 14,ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో ప్రతి ఇంటిపై మువ్వెన్నల జెండాను ఎగురవేయడం జరిగింది. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పిల్లలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో పిల్లలు చాలా చక్కగా త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి హర్‌ఘర్ తిరంగ్ అని పలకడంతో చాలామంది ప్రజలు ముగ్దులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిటి,ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు,మండల బిజెపి కన్వీనర్ బోడ రవికుమార్,నాయకులు హరి,బోయ రాజు,శ్రీనివాసులు,మహేష్,శీను తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారిని కలిసిన జనసేన నాయకులు

**నందవరం, ఆగష్టు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరం రెవిన్యూ కార్యాలయంలో రెవిన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె శ్రీనివాసులును జనసేన మండల కన్వీనర్ సి యల్లప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మీ వంతు కర్తవ్యం సేవలను అందించి తమ దృష్టికి వచ్చిన ప్రతి రెవిన్యూ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తహాశీల్దార్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జెర్మియాతో పాటు జనసేన కార్యకర్తలు ఇర్ఫాన్ బాష, పూలచింత అంజి, నాగలదిన్నె చంటి, నరసింహులు, ఇసాక్, అదిల్, ఇబ్రహింపురం వీరేష్, చంద్ర, రామలింగడు, మిట్ట సోమాపురం పవన్, బంగారి తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన అధికారులను కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆదోని రూరల్,ఆగష్టు 14,ప్రభాతవార్త**

మండల నూతన అధికారులను జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల తహాశీల్దార్ శివరాముడు,ఇస్వి ఎస్ఐ,తాలుక ఎస్ఐలను జైభీమ్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్ ్జ మాదాసుల రాజబాబు,మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర మాదిగ,కపటి,బైచిగేరి గ్రామ నాయకులు సుధాకర్,ఉదయ్‌కుమార్,యోహాను,ఉరుకుంద,మాజీ ఎంపిటిసి ప్రభాకర్, హరిజన యోహాను,రాజశేఖర్,సుందర్‌రాజులు మండల అధికారులను శాలువా,పూలమాలతో సన్మానించి పరిచయం చేసుకున్నారు. ఎస్‌సి,ఎస్‌టిలకు ఏ సమస్య వచ్చినా త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేసిన శ్రీనవనంది విద్యార్థులు

**నందికొట్కూరు,ఆగష్టు 14,ప్రభాతవార్త:** దేశ ప్రధాన మంత్రి నరేంౖరద మోడీ ఇచ్చిన పిలుపు మేరకు స్తానిక శ్రీనవనంది హైస్కూల్ విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బుధవారం మూడు వందల మంది విద్యార్థులతో పట్టణంలోని ప్రధాన కూడలీలలో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల చైర్మన్ బద్దుల శ్రీధర్, ఎం.ఇ.ఓ.ఫైజున్నిసాబేగం ర్యాలీని ప్రారంభించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు బి.నరసప్ప, పాఠశాల కో-ఆర్డీనేటర్ మౌలాలిజిన్నా, విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

**- విద్యార్థి సంఘం నేతలు**

**పెద్దకడుబూరు,ఆగస్టు 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో ఎస్‌సి ప్రాథమిక పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు సక్రమంగా చదువులు చెప్పకుండ విధులకు తరచూ దుమ్మా కొడుతూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ఉపాధ్యాయులను జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే సస్పెండ్ చేయాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు. బుధవారం బసలదొడ్డి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల తీరుపై డిప్యూటీ తహాశీల్దార్ మహేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ పిల్లలకు చదువులు చెప్పకుండ ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరించడం భాదాకరమన్నారు. ఇటువంటి వారిపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై మండల విద్యాధికారులకు ఫోన్ చేస్తే సరైన సమాధానం ఇవ్వడం లేదన్నారు. తక్షణమే మండల విద్యాధికారులు బసలదొడ్డి పాఠశాలను విజిట్ చేయాలన్నారు. పిల్లలకు న్యాయం జరుగకపోతే భారీఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నబీసాబ్,వీరంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు14,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షిగణ పతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిధులను స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని,ఆగష్టు 14,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వహణ కోసం మంజూరైన నిధుల్లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సెంట్రల్ సోషల్ సర్వీస్(ఎన్ఎస్ఎస్) నిధుల్లో రూ.36వేలకు సంబంధించిన ఫేక్ బిల్లులు చూసి కళాశాల సంబంధిత ఉద్యోగులు స్వాహా చేసినట్లు ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా తెలుసుకున్నామన్నారు. ప్రోగ్రాం నిర్వహణ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి బిస్కెట్లు కూడా ఇవ్వలేదన్నారు. పట్టణంలో ఒక షాపులో కూడా బిస్కెట్,బ్యానర్స్ ఏ వస్తువు కొనుగోలు చేయలేదన్నారు. ఇతర ప్రాంతాలలో కొనుగోలు జరిగినట్లు అప్పటికప్పుడే ఫేక్ బిల్లులు పెట్టుకుని డబ్బులను వాళ్ల సొంత అవసరాల కోసం ఖర్చు పెట్టి ప్రోగ్రాం ఉద్దేశ్యాన్ని నీరుగారుస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## మృతిచెందిన పార్వతికి న్యాయం చేయాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్త:**

అఖీల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి అధ్వర్యంలో కర్నూలు నగరంలో స్థానిక సిఆర్ భవన్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న మాట్లాడుతూ మంత్రాలయంలో ఉన్న రుచమారి మోడల్ పాఠశాలలో 10 రోజుల క్రితం అనుమానస్పదంగా మృతిచెందిన పార్వతికి ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఇది చాల దారుణమైన విషయమన్నారు. మోడల్‌పాఠశాలలో అమ్మాయిల వసతి గృహంలో మరణించేటువంటి ముందు రోజు వరకు పనిచేసిన సిసి కెమెరాలు అమ్మాయి మృతిచెందిన తరువాత పనిచేయకపోవడం చాల అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. జాయింట్ కలెక్టరు విచారణ చేసిన ఇంతవరకు నిజాలు బయటకు రాకపోవడం విచాకరణమన్నారు. తక్షణమే విచారణ వేగవంతంచేసి పోస్టుమార్టం రిపోర్టు బహిర్గతం చేయాలని కుటుంబానికి ప్రభుత్వంమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అమ్మాయి మరణానికి కారణమైనటువంటి వారిని తక్షణమే అరెస్టు చేయాలని, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్, వార్డన్‌ను విధుల నుంచి తొలగించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మరణాల మీద రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో ఈనెల 17న అఖీల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూక సమితి అధ్వర్యంలో మంత్రాలయం తాలూకలోని విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి ఏ ఆశోక్, నగర నాయకులు మధు, బ్రహ్మారెడ్డి, సుశాంత్, వీరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా: జిల్లా కలెక్టర్

**కర్నూలు, ఆగస్టు 14, ప్రభాతవార్త :**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేసి దేశ ఔన్నత్యాన్ని చాటాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కొండారెడ్డి బురుజు నుండి అవుట్ డోర్ స్టేడియం వరకు వివిధ కళాశాలల, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు జాతీయ జెండాలు చేత పట్టుకుని నిర్వహించిన ర్యాలీని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు తో కలిసి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేసి దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం రావడానికి పోరాడిన నాయకుల గురించి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా



జిల్లాలోని వివిధ పాఠశాలలో వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు గొప్పగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి భారతీయుడు గర్వించే విధంగా నిర్వహించుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఈరోజు మన కర్నూలు పట్టణంలో కూడా నిర్వహించుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి భారతీయుడు ఇక్కడే కాకుండా ఏ దేశంలో ఉన్న గర్వంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకొని దేశభక్తిని చాటి చెప్పాలన్నారు. .ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా పరిషత్ సీఈవో నాసరా రెడ్డి, నగర మేయర్ బివై రామయ్య, సెట్కూర్ సీఈవో రమణ,జిల్లా టూరిజం అధికారి విజయ, డి ఎస్ డి ఓ భూపతి రావు, కర్నూలు నగర లోని వివిధ వార్డుల కార్పొరేటర్లు, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, రాష్ట్ర యోగ ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 కార్యదర్శి గిడ్డయ్య, స్కూల్స్ గేమ్స్ అండర్ 19 కార్యదర్శి హర్షవర్ధన్,వివిధ క్రీడా సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, వివిధ కళాశాలల అధినేతలు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ , తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు శ్రీనివాసులు.. దారుణ హత్య..!

**పత్తికొండ, ఆగస్టు 14, ప్రభాతవార్త**
మండల పరిధిలోని హోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిట శ్రీనివాసులు(45)ను గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. బుధవారం తెల్లవారుజామున వాకిట శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లగా గుర్తుతెలియని దుండగులు కళ్లలో కారం చల్లి మారణాయుధాలు కత్తులతో దారుణంగా హత్య చేయడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ బిందు మాధవ్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,సిఐ జయన్నలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి డాగస్క్వాడ్ క్లూస్ టీం ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ టిడిపి నాయకుడు వాకిట శ్రీనివాసులును హత్య చేసిన దుండగులను పట్టుకునేందుకు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. తొందరలోనే నింధితులను పట్టుకుంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు హుటాహుటిన హోసూరుకి వెళ్లి హత్య జరిగిన ప్రదేశంలో శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి



కన్నీరు మున్నీరయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# జిల్లా అభివృద్ధి కమిటి చైర్‌పర్సన్‌గా డాక్టరు బైరెడ్డి శబరి

**నంద్యాల, ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి**



బారత ప్రభుత్వం గ్రామీణాబివృద్ధి మంత్రిత్వశాఖ నంద్యాల పార్లమెంటు సభ్యురాలు లోక్ సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్‌లీడరు డాక్టరు బైరెడ్డి శబరిని నంద్యాల జిల్లా స్థాయి అభివృద్ధి సహకార పర్యవేక్షణ కమిటి చైర్ పర్సన్ నియిమించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గ్రామీణాబివృద్ధి మంత్రిత్వ శాఖ అర్థిక సలమాదారు కళ్యాని మిశ్రా అదేశాలు జారీ చేశారు.18వ లోక్ సభ పర్యవేక్షణలో జాల్లా స్థాయి కేంద్ర గ్రామీణ అబివృద్ధి శాఖ అద్వర్యంలో జరిగటే అబివృద్ధి పనులను పర్యవేక్షణ చేసేందుకు సహకారం అందించేందుకు కమిటి నియిమించింది. కేంద్ర పనుల పర్యవేక్షణ సలహాల దిశవెబ్ సైట్‌ను కూడా ఏర్పాటు చేసింది. తనను దిశ కమిటి జిల్లా పర్యవేక్షన సలమా కమిటికి చైర్‌పర్సన్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించడము పట్ల నంద్యాల యంపి శబరి హర్శం వ్యక్తం చేశారు. జిలా కలెక్టరు జిల్లా స్థాయి అదికారుల సహకారముతో నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వ గ్రామీన అబివృద్ధి మంరతిత్వ శాఖ నిదులు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలుతీసుకుంటూ కేంద్రం నుంచి ఎక్కువ నిదులు గ్రామాల అబివృద్ధికికి తీసుకోచ్చేలా కృషి చేస్తామని యంపి చెప్పారు.

# జిల్లా అభివృద్ధికి కృషి

**: కర్నూలు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డా.బి.నవ్య**

**కర్నూలు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల మేరకు జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డా.బి.నవ్య పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో నూతన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ గా డా.బి.నవ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.. అనంతరం పలువురు రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు జాయింట్ కలెక్టర్ ని కలిశారు.. ఆయా శాఖలు చేపడుతున్న కార్యక్రమాలు, పురోగతి గురించి జేసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు..అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జేసీ అధికారులకు సూచించారు.. జిల్లాను అభివృద్ధి పథంలో ముందడుగు వేసేలా కార్యక్రమాలు అమలు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను తీర్చే విధంగా రెవెన్యూ అధికారులు పని చేయాలని జేసీ ఆదేశించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను జాయింట్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం ఆర్డీఓలు, జిల్లా అధికారులు పలువురు నూతన జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# పోలీసు కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ




**నంద్యాల,ఆగష్టు 14,ప్రభాతవార్త:**
స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కారించుకొని ఏర్పాటు చేసిన పోలీసు కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్‌రాణా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ప్రభుత్వ కళాశాల మైదానికి రాగానే ఎస్పీ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు ఫేరేడ్ రిహార్సల్‌లో భాగంగా జిల్లా ఎస్పీ జిల్లా పెరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలనవాహనంలో జిల్లా ఎస్పీ వెళ్ళి ఆర్మూర్ రిజర్వ్ బలగాలు,సివిల్ పోలీసులు మరియు హోంగార్డ్స్, ఎన్.సి.సి.స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులను పరిశీలించి పోలీసు కవాతు రిహార్సల్స్‌ను పరిశీలిస్తూ వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రముఖులు, స్వాతంత్ర సమరయోదులు కుటుంబాలు, ఉన్నతాధికారులుప్రజల గ్యాలరీల ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్లు నరసింహులు,మంజునాథ్, శ్రీనువాసులు ఆర్.ఎస్సైలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కోడిగుడ్ల పెండింగ్ బిల్లులు చెల్లించండి

**: 8నెలలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లు**
**: ప్రభుత్వం మారడంతో పెండింగ్ బిల్లులపై ఊరిస్తున్న ఆశలు**
**: పౌష్టికాహారం లోపించకుండా చిన్నారులకు సరైన సమయంలో సరఫరా**




**ఆత్మకూరు, ఆగష్టు14, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంను అందించేందుకు గత ప్రభుత్వాలు కోడిగుడ్లను సరఫరా చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గత 8నెలల నుంచి కోడి గుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ప్రభుత్వం మారడంతో పెండింగ్ బిల్లులపై ఊరిస్తున్న ఆశలుగా ఉన్నాయని చెప్పవచ్చు. పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు, చిక్కిలు క్రమం తప్పకుండా బిల్లులు వచ్చిన రాకపోయిన సరపరా చేసే విదంగా కాంట్రాక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో పెండింగ్‌లో ఉన్న బిల్లులు టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేస్తారనే ఆశతో కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారు. ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 250 అంగన్‌వాడి కేంద్రాలకు వెలుగోడు, శ్రీశైలం, సున్నిపెంట, ఆత్మకూరుతో పాటు పలు మండలాలకు కోడిగుడ్లు కాంట్రాక్టర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. రోజులు గడిచే కొద్ది బిల్లులు రాకపోవడంతో 8నెలలు గడిచిన ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్ కోడి గుడ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని పలు ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాని కోరారు.

# రెడ్‌క్రాస్ అర్గాన్ మోటివేషన్ కోఅర్డినేటర్‌గా యోగా మాస్టరు ఖండ్ అనంద్ గురూజీ

**నంద్యాల, హస్పటల్, ఆగస్టు 14,ప్రభాతవార్త**



నంద్యాల ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో అవయవ దానంపై అవగాహణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ ప్రసిడెంట గైరవ జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశాల మేరకు యోగా మాస్టరు అయుష్ యోగా కేంద్ర నిర్వాహకులు ఖండేఅనంద్ గురూజిని అర్గాన్ డొనేషన్ మోటివేషన్ నంద్యాల కోఅర్డినేటరుగా నియిమించినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి తెలిపారుఈ సందర్బముగ కలెక్టరు కార్యాయలంలో నియాపక పత్రాన్ని అందజేశారుఈకార్యక్రమంలో కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టరు కెజి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల, ఆగష్టు 14, ప్రభాతవార్త ప్రతినిధిః**



నందా్యల జిల్లా గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన సి గాయత్రి వేముకల్లో గుజ్జుతగ్గి అనారోగ్యంతో బాధ పడుతుండగా తండ్రి వెంకట సుబ్బారెడ్డితో ఎంపీ బైరెడ్డి శబరిని కలిసి వైద్యసహాయం చేయించాలని కోరారు. స్పందించిన నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోక్ సభ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి ప్రధాన మంత్రి సహాయ నిధి కింద రూ.3 లక్షలు మంజూరు చేయించి మానవత్వం చాటుకున్నారు. తన కూతురు గాయత్రి తమిళనాడు రాష్ట్ర వేలూరు క్రిష్టియన్ మెడికల్ కళాశాల హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ డబ్బులు లేక అపరేషన్ అగిపోయిందని తన కూతురి వైద్యం కోసం సహాయం చేయాలని ఎంపీ బైరెడ్డి శబరిని కోరగా ఆమె వెంటనే స్పందించి రూ.3లక్షలు మంజూరు చేయించడంతో బుధవారం తన కూతురు గాయత్రికి అపరేషన్ చేశారని తండ్రి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. అపదలో ఉన్న తనకు అండగా నిలిచిన ఎంపీ బైరెడ్డి శబరికి ఆయన ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు.

# అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందో..

**- సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవి ఎన్నికపై ఉత్కంఠం**
**- అధ్యక్ష పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారివే...**
**- అధ్యక్ష పదవితో టీడీపీలో బయటపడనున్న వర్గ విబేధాలు**



**హాలహర్వి, ఆగస్టు14, ప్రభాతవార్త;** మండలంలోని చింతకుంట వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందోనని ఉత్కంఠగా మారింది. గత వైసీపీ ప్రభుత్వంలో రెండుసార్లు అధ్యక్ష పదవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారింది. దీంతో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసీపీలో ఎన్నుకోబడిన వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు తమ పదవులకు రాజీనామా చేశారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చింతకుంట వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవి కోసం నాయకులు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం టీడీపీ నాయకులు వ్యవసాయ సహకార పరపతి అధ్యక్ష పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. అధ్యక్ష పదవి కోసం టీడీపీ మండల కన్వీనర్ బేవినహాల్ సుధాకర్, చింతకుంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉమాకాంత్‌స్వామి, చింతకుంట టీడీపీ సీనియర్ నాయకుడు కమలాకర్, విరుపాపురం మాజీ సర్పంచ్ మల్లికార్జునతో పాటు మరికొంతమంది నాయకులు అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అధ్యక్ష పదవి తమకు కావాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిని, టీడీపీ జిల్లా నాయకులను కలుస్తున్నారు. దీంతో వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందోనని మండలంలోని ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మండలంలోని టీడీపీలో వర్గ విబేధాలు ఉన్నాయి. సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవి ఎన్నికల్లో వర్గ విబేధాలు బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# పాములపాడు ఎస్ఐగా సురేష్ బాబు



**పాములపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్తః** పాములపాడు మండల ఎస్ఐగా సురేష్‌బాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఆశోక్ వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సత్యసాయి జిల్లా బుక్కపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌బాబు పాములపాడుకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ సురేష్‌బాబు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే బదిలీపై వెళ్తున్న ఎస్ఐ ఆశోక్‌కు పాములపాడు మండల నాయకులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా విడో్కలు పలికారు. అంతేకాకుండా దుశ్శాలువతో సత్కరించారు.

# 40 లీటర్ల నాటుసారా స్వాధీనం

**- సెబ్ సీఐ జోగేంద్ర**



**బనగానపల్లె, ఆగస్టు14, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేట నందు నాటుసారా కలిగిన ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు బనగానపల్లె సెబ్ సీఐ వై.జోగేంద్ర బుధవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు నంద్యాల సెబ్ ఏఎస్పీ ఆదేశాల మేరకు తాను, డీటీఎఫ్ సీఐ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి తెలుగుపేట నందు విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో చిన్న మద్దిలేటి తన ఇంటి వద్ద 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే చిన్నబూసి బాలపుల్లయ్య ఇంటి వద్ద 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇరువురి వద్ద నుండి 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరిచి జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాల పై ప్రత్యేక నిఘా ఉంచామని, నిబంధనలు అతిక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నాటుసారా, మత్తుపదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సెబ్ ఎస్ఐలు పోతులయ్య, మోహన్‌కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్మృతిని కొనసాగిద్దాం



**కర్నూలు విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్తః** స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలకు సాకారం అందిస్తు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని, భారతీయులందరు కలిసి కట్టుగా దేశాభివృద్ధికి అడుగులు వేయాలని, అమరవీరుల స్మృతిని కొనసాగించాలని కార్మికశాఖ జాయింట్ కమిషనర్ బాలు నాయక్ తెలిపారు. బుధవారం నగరంలో 49వ వార్డు సంకల్‌బాగ్ బాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావన్ కుమార్ అధ్వర్యంలో స్వాతంత్ర్య భారత నిర్మాణంలో జాతీయ పతాకం పోషించిన పాత్ర అందరిలో స్పూర్తి కలగాలని, చేపట్టిన ర్యాలీని జాయింట్ కమిషనరు బాలు నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా కార్మికశాఖ జాయింట్ కమిషనరు బాలు నాయక్ మాట్లాడుతూ భారత దేశ అస్థిత్వానికి సాంస్కృతి సాంప్రదాయాలతో పాటు జాతీయ భావన ఎంతో కీలకమని జాతీయ పతాకం స్పూర్తి అనుక్షణం అందరిలో గుర్తుండాలని కోరారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ భారతీయులందరు ఒక్కటే అన్న భావనను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 78 ఏళ్ళ స్వాతంత్ర్య భారదేశాన్ని నేడు భారత ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో కార్మికశాఖ కర్నూలు ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్మిక సహాయ అధికారులు కేశన్న, కర్నూలు కళాకారుల సేవా సంఘం అధ్యక్షులు బైలుప్పల షఫివుల, మీసాల సుమలత, మాధవి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్,శరల్ జ్యోతి, పిఈటి కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# 162 సంచుల పీడీఎస్ రైస్ సీజ్

**- ముగ్గురు ముద్దాయిలు అరెస్టు**
**- పీడీఎస్ రైస్ తరలిస్తున్న వాహనం స్వాధీనం**



**నంద్యాల, ఆగష్టు 14, ప్రభాతవార్త ప్రతినిధిః**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకి నంద్యాల తాలూక పోలీస్‌స్టేషన్ పరిధిలో పీడీఎస్ రైస్ తరలిస్తున్నారనే రాబడిన సమాచారం మేరకు నందా్యల హెడ్ క్వాటర్ నుండి తన సిబ్బందిని పంపి వెంకటేశ్వరపురం గ్రామం వద్ద పీడీఎస్ రైస్ లోడ్ కలిగిన ఏపీ02 టిసి 3962 వాహనాన్ని పట్టుకొని నంద్యాల తాలూక యూపిఎస్ పోలీస్ అధికారులకు 162 సంచులున్న వాహనాన్ని అప్పగించారు. ముద్దాయిలు కర్నూలు జిల్లా ఉశేనాపురం గ్రామానికి చెందిన చాంద్ బాష (బియ్యం ఓనర్), మురళీమోహన్‌రెడ్డి తాండ్రపాడు గ్రామం (లారీ ఓనర్), గుజరాతీ విజయరాజు వేదగిరి కర్నూలు సిటి (లారీ డ్రైవర్)లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. తదుపరి చర్య నిమిత్తం కేసు నమోదుచేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# ఇంకా వైఎస్సార్ ఆరోగ్య కేంద్రమే..?

**- ప్రభుత్వాలు మారినా బోర్డు మారని వైనం**

**ఆదోని రూరల్,ఆగస్టు 14,ప్రభాతవార్త**




రాష్ట్రంలో కొత్తగా తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడి దాదాపు నెలలు గడుస్తున్నా నాగలాపురం గ్రామ సచివాలయంలోని ఆరోగ్య కేంద్రంలో మాత్రం వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం అని బోర్డు దర్శనమిస్తుంది. దీన్నిబట్టి చూస్తుంటే ఇక్కడ మాత్రం ఇంకా వైఎస్సార్ ప్రభుత్వమే నడుస్తుందా..అని ప్రజా సంఘాల నాయకులు,గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఆ గ్రామంలో వైఎస్సార్ ప్రభుత్వం నడుస్తుందా..లేక అక్కడ అధికారులకు ఆ ప్రభుత్వంపై ఇంకా ప్రేమ తగ్గలేదా..అనే పలు అనుమానాలకు తావిస్తుంది. ఏదిఏమైనా నాగలాపురం గ్రామంలో మాత్రం వైసిపి ప్రభుత్వమే నడుస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి..

# డిఎస్పీ రామాంజి నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలసిన పస్పిల్‌మున్నా

**ఆత్మకూరు, ఆగష్టు14, ప్రభాతవార్త:**



డిఎస్పీ బదిలీలో భాగంగా ఆత్మకూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ రామాంజి నాయక్‌ను తెలుగు దేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పఠాన్ నాగూర్‌ఖాన్, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నాలు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం లో మార్యద పూర్వకంగా కలిశారు. వీరి వెంటా టిడిపి నాయకులు మొమిన్ హుసేన్ సాహెబ్ అంజుమాన్ ఖబ్రస్తాన్ కమిటి చైర్మన్ మోమిన్ ఇబ్రహీం ఖలీలుల్లా, శ్రీశైలం నియోజకవర్గం మైనార్టీ సెల్ కార్యనిర్వహాక కార్యదర్శి ఆసిఫ్‌బేగ్, తదితరులు ఉన్నారు.

# ఆటో బోల్తా-ఒకరు మృతి

**- ముగ్గురికి తీవ్ర గాయాలు**

**తుగ్గలి,ఆగస్టు 14,ప్రభాతవార్త**
మండల పరిధిలోని రాతన గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపంలో బుధవారం సాయంత్రం ఆటో బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన శుద్దల గురుస్వామి(55) మృతిచెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రమాదానికి గురైన ఆటో పత్తికొండ నుండి ఆరుగురి ప్రయాణికులతో గుత్తి వైపు వెళ్తున్న తరుణంలో రాతన గిరిజన ఆశ్రమ పాఠశాల వద్దకు రాగానే ఆటోకు అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో ఆటో డ్రైవర్ కుక్కను తప్పించబోయి అదుపు తప్పి ఆటో బోల్తా పడిందని తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న హోసూరు గ్రామానికి చెందిన సుద్దల గురుస్వామి తన భార్యతో కలిసి పత్తికొండ నుండి గోజ్జేపల్లికి ప్రయాణమై వెళ్తున్నారని ఈ ప్రమాదంలో ఆటో అతనిపై పడడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని భార్యతో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కొరకు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

